
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.3 కనిష్ఠం 12.7
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
శుక్రవారం 22 నవంబరు 2024



## రిమ్స్ అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ విడుదల

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ రిమ్స్‌లో డిప్లొమా ఇన్ ఆప్తల్మిక్ అసిస్టెంట్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్‌లిస్టును విడుదల చేసినట్లు డైరెక్టర్ జైసింగ్ తెలిపారు. లిస్టును నోటీస్ బోర్డుపై ఉంచామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 22న రిమ్స్ ఆఫీసులో సంప్రదించాలని, లిస్టులో ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 23న హాజరుకావాలన్నారు.

# సర్వేలో డోర్‌లాక్ ఇబ్బందులు



పట్టణ శివారులో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

- జిల్లాలో 81 శాతం పూర్తయిన కుటుంబ సర్వే
- ఇప్పటి వరకు లక్షా 76వేల 588 ఇళ్ల సర్వే పూర్తి
- నేటి నుంచి ఆన్‌లైన్‌లో సర్వే వివరాల నమోదు
- ఈ నెల 24 వరకు సర్వే పూర్తికి అధికారుల కసరత్తు

**ఆదిలాబాద్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లకు డోర్ లాక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నెల 10 నుంచి ప్రారంభమైన కుటుంబ సర్వేను 18 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ గడువులోగా సర్వేను పూర్తి చేయడం కష్టసాధ్యమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్లకు కేటాయించిన టార్గెట్ ప్రకారం సర్వేను పూర్తి చేయాల్సి ఉన్న డోర్‌లాక్ సమస్యలతో అనుకున్నంత స్థాయిలో ముందుకెళ్లడం లేదు. జిల్లాలో 2లక్షల 17వేల 488 కుటుంబాలకు గాను నవంబరు 20 వరకు లక్షా 76వేల 588 కుటుంబాల సర్వేను పూర్తి చేశారు. దీంతో జిల్లాలో సర్వే 81 శాతం పూర్తయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 83.86, అర్బన్‌లో 70.79 శాతం సర్వే పూర్తయింది. మిగితా 40,900ల కుటుంబాల సర్వేను మరో నాలుగైదు రోజుల్లో పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ సర్వే మెరుగ్గానే కనిపిస్తున్న అర్బన్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో సర్వే పనులు కొనసాగడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం విధించిన గడువు సమయం ముగిసిన సర్వే పూర్తికాకపోవడంపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. నిత్యం జిల్లా కలెక్టర్ రాజార్షిషా అధికారులతో సమీక్ష సమావేశాలు, వీడియో, టెలి కాన్ఫరెన్స్‌లను నిర్వహిస్తున్న కొంత మంది అధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు కనిపిస్తోంది.

### నిత్యం 10 కుటుంబాలు

సర్వేను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎన్యూమరేటర్లను నియమించింది. నిత్యం 10 కుటుంబాలను సర్వే చేసే విధంగా అధికారులు ఆదేశాలను జారీ చేశారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు కనిష్ఠంగా వంద, గరిష్ఠంగా 175 కుటుంబాలను కేటాయించారు. అయితే గత పది రోజులు వంద కుటుంబాల సర్వేను మాత్రమే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మిగితా కుటుంబాల సర్వేను రెండు మూడు రోజుల్లో ఈ నెల 24 వరకు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒక్కో ఇంట్లో అదనంగా రెండు మూడు కుటుంబాలను సర్వే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజల డిమాండ్‌కు అను గుణంగా సర్వే చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఎన్యూమరేటర్లు పేర్కొంటున్నారు. అలాగే డోర్‌లాక్ సమస్యతో కుటుంబ సర్వే అనుకున్నంత స్థాయిలో ముందుకు వెళ్లడం లేదు. కొందరు పట్టణ ప్రాంతంలోనే నివాసం ఉంటున్న సొంత గ్రామాల్లోనే కుటుంబ సర్వేను చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో కొంత ఇబ్బందికరంగా మారుతోంది. ఎన్యూమరేటర్‌కు కేటాయించిన టార్గెట్ ప్రకారం కాకుండా నిత్యం 10 నుంచి 15 కుటుంబాల లోపు సర్వేను పూర్తి చేస్తున్నారు. మిగిలిన రెండు మూడు రోజుల్లోనే సర్వేను పూర్తి చేయడం కష్టమేనన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

### 412 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు

సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 412 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. శుక్రవారం నుంచి ఆయా మండల కేంద్రాలతో పాటు మున్సిపల్ పరిధిలో సర్వే వివరాల నమోదు ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఇప్పటికే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 72 సెంటర్లను ఏర్పాటు చేసి 354 కంప్యూటర్ సిస్టంను అందుబాటులో ఉంచారు. ఒక్కో డాటా ఎంట్రీ ఆపరేటర్ నిత్యం 50 సర్వే ఫాం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. మండల స్థాయిలో మండల పరిషత్, తహసీల్దార్, వ్యవసాయ కార్యాలయం, విద్యాశాఖ, జూనియర్ కళాశాలల్లో డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియను చేపడతారు. అయితే మండలాల పరిధిలో విద్యుత్ అంతరాయం తలెత్తే అవకాశం ఉన్నందున అనుకున్నంత స్థాయిలో డాటీ ఎంట్రీ ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అర్బన్‌లో ఎక్కువగా డోర్‌లాక్

పట్టణ ప్రాంతంలోనే డోర్‌లాక్ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. సుమారుగా 10 శాతం ఇళ్లకు డోర్‌లాక్ వేసి ఉండడంతో.. సర్వేను సకాలంలో పూర్తి చేయడం కొంత ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ నెల 24 వరకు కుటుంబ సర్వేను పూర్తి చేసేందుకు అధికారులు టార్గెట్‌ను విధించారు. కానీ డోర్‌లాక్ వేసి ఉన్న ఇంటి యజమానుల వివరాలను తిరిగి ఎలా సేకరిస్తారనే దానిపై స్పష్టత కనిపించడం లేదు. దీంతో పూర్తి స్థాయిలో సర్వే వివరాలు సేకరించడం కష్టంగానే మారిందంటున్నారు. అర్బన్‌తో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాల్లోనే సర్వే సజావుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి ముందస్తు సమాచారం లేకపోవడంతో సర్వే వివరాలను సేకరించడం ఇబ్బందికరంగా మారుతోంది. ఎన్యూమరేటర్లు కూడా నివాసం ఉంటున్న కుటుంబాల వివరాలను మాత్రమే సేకరిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో లేని కుటుంబాల గురించి తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సమగ్ర కుటుంబ సర్వేకు డోర్‌లాక్‌తో ఇబ్బందులు తప్పడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు.



## రైతులతో దేశాభివృద్ధి : బోథ్ ఎమ్మెల్యే

- సంక్షేమానికి కృషి
- కొనుగోలు కేంద్రం ప్రారంభం



6

## గిరిజన గూడాల్లో ప్రబలుతున్న జ్వరాలు

- ముందస్తు శిబిరాలతో ప్రయోజనం



7

## సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

- గ్రామాల్లో ద్విచక్రవాహనాలపై బియ్యం సేకరణ
- అక్రమ రేషన్ బియ్యంకు అడ్డాగా స్వర్ణ



7

## ఆదివాసీల అభివృద్ధికి కృషి

- ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని మారుమూల గిరిజన గ్రామాలైన పోతుగూడ, మొలల గుట్టలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం జన్‌మన్ యోజన పథకం ఆదివాసీ, గిరిజన గ్రామాలకు వరంగా అభివర్ణించారు. ఈ పథకం ద్వారా మరో ఐదు ఏళ్లలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందనున్నట్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు సంతోష్, దయాకర్ సుభాష్, అశోక్ రెడ్డి, స్వామి, అశోక్, ముకుంద్, తుకారం, ధరంపాల్ పటేల్ పాల్గొన్నారు.

## బాలికను రక్షిద్దాం, చదివిద్దాం : డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్

నేరడిగొండ, నవంబరు21 (ఆంధ్రజ్యోతి) : బాలికను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అని డిస్ట్రిక్ మిషన్ కో-ఆర్డినేటర్ యశోద అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ప్రభుత్వస్కూళ్లలో ప్రవేశపెట్టిన ఆరోగ్య పాఠశాల అనే కార్యక్రమాన్ని నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాలో మొదటిసారిగా ఆరోగ్య పాఠశాల పేరుతో రూపొందించిన ఈ పథకానికి జిల్లాకలెక్టర్ రూపకల్పన చేశారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరడిగొండ మండల కేంద్రలోని కేజీబీవీలో మాధకద్రవ్యాల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్ యశోద జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆదిలాబాద్ మాధకద్రవ్యాల దుర్వినియోగం ఎలా జరుగుతుంది. దుష్పరిణామాలు పర్యవసానాలు, కుటుంబవిలువలపై అవగాహన కల్పించారు. బేటీ బచావో బేటీ పడవో పథకంలో భాగంగా రుతుక్రమ పరిశుభ్రత, మహిళా సాధికారత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సరస్వతి సఖీ నిర్వాహకురాలు సఖీ కేంద్రం సేవలు బాల్యవివాహాలు వల్ల వచ్చే నష్టాలు, టోల్‌ఫ్రీ నెంబర్‌ని గురించి వివరించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రజిత, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు చక్ర అవార్డులు



అవార్డులు అందుకున్న ఉద్యోగులతో ఆర్టీసీ ఉన్నతాధికారులు

ఉట్నూర్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు అందించడం జరుగుతుందని ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సలోమన్ అన్నారు. ఉట్నూర్ డిపోలో కండక్టర్, డ్రైవర్లకు, మెకానిక్‌లకు ప్రగతి చక్ర అవార్డులు అందించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలేమాన్ డిపోమేనేజర్ కల్పన ఉట్నూర్ డిపో ఎస్‌టీఐ శంకుతల ఆర్ఎం ఆఫీస్ ఎంఎస్ రాజేందర్‌లు ఈ అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న కండక్టర్లు తులసిరాం, రాజమణి, మనోహర్, డ్రైవర్‌లు మొహమ్మద్ సలీమ్, రఫిక్, లక్ష్మణ ఈపీకే అవార్డులు అందుకున్నారు. ఉట్నూర్ డిపోలో నూతనంగా ఎన్నుకోబడిన వెల్ఫేర్ బోర్డు మెంబర్స్, కండక్టర్ సంగీత, మెకానిక్ రమాకాంత్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నుకున్న వెల్ఫేర్ బోర్డు మెంబర్స్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి





గౌరవవందనాన్ని స్వీకరిస్తున్న ఉన్నతాధికారులు



గౌరవ వందనం స్వీకరిస్తున్న పీఅండ్ఎల్ ఐజీ రమేష్

- పీఅండ్‌ఎల్ ఐజీ రమేష్
- శిక్షణ పొందిన కానిస్టేబుళ్లతో పాసింగ్ ఔట్ పరేడ్



ఆదిలాబాద్‌అర్బన్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధినిర్వహణలో పాటించాలని తెలంగాణ పీఅండ్ఎల్ ఐజీ రమేష్ నూతన కానిస్టేబుళ్లకు సూచించారు. జిల్లా కేంద్రంలో డీటీసీలో 9 నెలల పాటు శిక్షణ పొందిన ఆరు జిల్లాలకు చెందిన 254 మంది స్టైఫండరీ ట్రైని సివిల్ కానిస్టేబుళ్ల దీక్షాంత పరేడ్ (పాసింట్‌ఔట్‌పరేడ్) నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం నిర్వహించిన దీక్షాంతపరేడ్‌కు ఐజీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, రెండో బెటాలియన్ కమాండెంట్ నితికపంత్ పాల్గొని పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పోలీసుల నుంచి ఐజీ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా శిక్షణలో ప్రతిభ కనబర్చిన వారికి మెమొంటోలను అందించారు. అనంతరం తెలంగాణ పీఅండ్ఎల్ఐజీ ఎం.రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు అయిన పోలీసు శాఖ ఔనత్యాన్ని మరింత రెట్టింపు చేసే రీతిలో నూతన కానిస్టేబుళ్ల సేవలుండాలని ఆకాంక్షించారు. 9 నెలల శిక్షణలో అంశాలను విధి నిర్వహణలో పాటించాలని సూచించారు. ప్రజల సేవలో అంకితం కావాలని, ప్రజాసేవ చేస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని మరింత పెంచుతూ మంచి పేరు తేవాలన్నారు. తాము చేసే సేవలతోనే గుర్తింపు వస్తుందన్నారు. శాంతి భద్రతల రక్షణలో పోలీసులుంటే కుటుంబ పోషణలో కుటుంబ సభ్యులు న్నారని తెలిపారు. తను కూడా ఆదిలాబాద్ నుంచే పోస్టింగ్ తీసుకున్నానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. త్రివర్ణ పతాకసాక్షిగా మీరు చేసిన ప్రమాణాన్ని, మీ జిల్లాలో విధులను నిర్వర్తిస్తున్న సమయంలో గుర్తు చేసుకుంటూ నిష్పక్షపాతంగా, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా, సమన్వాయంతో విధులను నిర్వర్తించాలని సూచించారు. పోలీసు ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా పర్యభావాలకు గురికాకుండా నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తిస్తే పోలీసు ఉద్యోగంలో విజయం సాధించినట్లని తెలిపారు. అధికారులు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. 9 నెలల పాటు కానిస్టేబుల్‌లకు శిక్షణలో భాగంగా పోలీసు పరిపాలన డాక్యుమెంటేషన్ వ్యక్తిత్వ వికాసం శాంతి భద్రతలు ఇంటిలిజెన్స్, అంతర్గత భద్రత క్రిమినల్ చట్టం బీఎంఎస్, బీఎన్ఎస్ఎస్, ఫోర్ ఇన్‌సిక్స్ సైన్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ ఔట్‌డోర్‌విభాగాలలో ఫిజికల్ ట్రైనింగ్ స్క్వాడ్‌డ్రిల్ ఆమ్స్ డ్రిల్ లాటీడ్రిల్ డియర్ గ్యాస్, మాబ్ ఆపరేషన్ వెపన్ ట్రైనింగ్ ఫీల్డ్ క్రాఫ్ట్ ట్రాఫిక్ డ్రిల్ ఫస్ట్ ఎయిడ్ లాంటి వాటిలో శిక్షనను అందించినట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ అదనపు ఎస్పీ సి.సమయ్ జాన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ అభిజ్ఞాన్, అదనపు ఎస్పీ ఆపరేషన్ బి.సురేం దర్‌రావు, డీఎస్పీలు ఎల్.జీవన్‌రెడ్డి, బి.సురేందర్‌రెడ్డి, ప్రకాష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.

**పాత జ్ఞాపకాలు...**

తెలంగాణ రాష్ట్ర ఐజీ ఎం.రమేష్ ఆదిలాబాద్ డీటీసీ కేంద్రంలో పోలీసు కానిస్టేబుల్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు విధుల నిర్వహణలో అనుసరించాల్సిన నియమాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐపీఎస్ శిక్షణను తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ క్రమంలో కానిస్టే బుల్ బాబర్ తనకు పూర్తి సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనను కలుసుకోవడం సంతోషంగా ఉం దని తెలిపారు.

**ఆనందం... భావోద్వేగం**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శిక్షణ పొందిన వివిధ ప్రాంతాలకు చెందిన కానిస్టేబుళ్లకు గురువారం పోలీసు కవాతు మైదానంలో దీక్షాంత్ పరేడ్ (పాసింట్ ఔట్ పరేడ్)ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీసు ఉన్నతాధికారులతో పాటు కానిస్టేబుళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, బంధువులు హాజరయ్యారు. శిక్షణ పూర్తిచేసుకున్నట్లు ఉన్నతాధికారుల నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ క్రమంలో తల్లిదండ్రుల కు వారి బిడ్డలు గౌరవవందన చేయడంతో వారు ఆనందభాష్పాలతో భావోద్వేగానికి గురయ్యారు.





కుటుంబసభ్యులతో శిక్షణ పొందిన కానిస్టేబుళ్లు



సెల్ఫీ తీసుకుంటున్న కానిస్టేబుళ్లు

## ఎస్పీని కలిసిన భీం ఆర్మీ నాయకులు



జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను కలిసిన భీం ఆర్మీ నాయకులు

ఇంద్రవెల్లి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను భీం ఆర్మీ ఆధ్వర్యంలో ఈనెల 26న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను భీం ఆర్మీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌస్ ఆలం సానుకూలంగా స్పందించినట్లు భీం ఆర్మీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో భీం ఆర్మీ జిల్లా అధ్యక్షుడు షకీల్, ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్యాగ్ సందీప్, మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, కోశాధికారి సింగారే కిరణ్, నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో బ్యాక్‌లాగ్ పోస్టులపై స్పష్టత ఇవ్వాలి

- ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ డిమాండ్



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజన నిరుద్యోగులు

ఉట్నూర్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి) : ఐటీడీఏ ఆధ్వర్యంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీల నియామకంలో అక్రమాలు జరిగి నట్లు తెలుస్తున్నందున విచారణ జరపాలని, ఏజెన్సీ డీఎస్సీ నిర్వహణ కోసం బ్యాక్‌లాగ్ పోస్టుల విషయం స్పష్టత ఇవ్వాలని కోరుతూ ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు ఉట్నూర్ సబ్‌కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌ని కోరారు. ఈ మేరకు గురువారం గిరిజన నిరుద్యోగులు సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కొందరు అక్రమంగా సీఆర్‌టీ ఉద్యోగాలు పొందాలని, 2024లో కూడా మరికొందరు నోటిఫికేషన్ లేకుండానే నియామకం అయ్యారని సబ్‌కలెక్టర్‌కు వివరించినట్లు సోమేష్‌కుమార్ తెలిపారు. గిరిజన నిరుద్యోగుల కోసం ఏజెన్సీ డీఎస్సీ ఏర్పాటుచేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని సబ్‌కలెక్టర్ తెలిపినట్లు వారు తెలిపారు. ఆయన వెంట పెందూర్ దీపక్, కిశోర్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ప్రకాష్ హుందాయ్ షోరూం



హుందాయ్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న రీజినల్ మేనేజర్

ఆదిలాబాద్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖకార్ల కంపెనీ ప్రకాష్ హుందాయ్ షోరూం గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. దీనిని ఆత్యాధునిక సదుపాయాలతో పాటు సరికొత్త హంగులతో షోరూంను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఎదురుగా ప్రకాష్ హుందాయ్ షోరూంను హుందాయ్‌మోటర్ ఇండియన్ రీజినల్ ఉమ్మడి రాష్ట్ర మేనేజర్ జి.రాంకుమార్, ఎంపీ నల్లదినేష్‌రెడ్డి, సీఈఓ నల్ల ప్రతిహాస్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు హుందాయ్ కార్ల సేల్స్‌సర్వీస్ స్పేస్‌లలో ఆత్యాధునిక సదుపాయాలతో షోరూంను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ఆర్ఎస్‌వో మేనేజర్ రోహిత్‌కుమార్, టీఎస్ఎం స్నేహాష్మై, సర్వీస్ టీఎస్ఎం ప్రకాష్, షోరూం మేనేజర్ ఉమాకాంత్‌రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.



కారును అందిస్తున్న రీజినల్ మేనేజర్

## రైతులతోనే దేశాభివృద్ధి : బోథ్ ఎమ్మెల్యే



సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్



ముదిరాజ్ సంఘం జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సిరికొండ, నవంబరు 21(ఆంధ్రజ్యోతి): రైతులు దేశానికి వెన్నెముక లాంటివారని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సిరికొండ సిరిసంపద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా సోయా కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సిరికొండ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఓరగంటి పెంటన్న, సిరికొండ సిరిసంపద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ చైర్మన్ గోర్బండ్ ప్రకాష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి కావాల్సిన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భరోసా కల్పించారు. అంతకుముందు సిరికొండ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరగంటి పెంటన్న సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు 2 ఎకరాలు భూమిని మంజూరు చేయాలని కోరగా ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరలోనే తమ సమస్యను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలోనే ఏడుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని పలువురు బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. ఈయన వెంట సిరికొండ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఓరుగంటి పెంటన్న, సిరికొండ సిరిసంపద రైతు ఉత్పతిదారుల కంపెనీ చైర్మన్ గోర్బండ్ ప్రకాష్, కంపెనీ సీఈవో జాదవ్ జ్ఞానేశ్వర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఓరగంటి విజయ్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారులు జాదవ్ కైలాస్ పాల్గొన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బొజ్జ నారాయణ, అధ్యక్షులు విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు ఒరగంటి పెంటన్న, ఎగ్గిడి మల్లన్నతో కలిసి ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు




దుకాణాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో, ఎంపీఈవోలు

బోథ్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని డీఎల్‌పీవో ఫణిందర్ హెచ్చరించారు. గ్రామపంచాయతీలో రికార్డులు మాయం, అడ్డగోలుగా నిర్మాణాలు అన్న కథనానికి స్పందించి గురువారం డీఎల్‌పీవో, ఎంపీ ఈవో జీవన్‌రెడ్డి, ఈవో అంజయ్యలతో కలిసి అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించారు. మండల కేంద్రంలో అనుమతులు లేకుండా మురికి కాలువలపైన నిర్మాణాలు చేపట్టారని దీంతో డ్రైనేజీ వ్యవస్థకు ఆటంకం కలుగుతుందన్నారు. రోడ్లపై నిర్మించిన వ్యాపారసంస్థలను తొలగించాలని నోటీసులు జారీ చేస్తామని వినకపోతే భారీ జరిమానాలు తప్పవన్నారు. కొంత మంది అనుమతులు లేకుండా జీప్లస్ త్రీ భవనాలు నిర్మిస్తున్నారని, వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. వాటి నిర్మాణాలను నిలిపివేయాలని సూచించామని, నిర్మాణాలు ఆపకపోతే జరిమానాలు విధిస్తామన్నారు. మరోవైపు ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యాపారసంస్థల వారు అడ్డగోలు నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని నిబంధనల ప్రకారం వారి వారి స్థలాల్లో వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. కొంత మంది వ్యాపారులు గ్రామ పంచాయతీ స్థలాలను ఆక్రమించుకుని ఇతరులకు అద్దెకిస్తున్నారని విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చర్యలు ఉపేక్షించమన్నారు.

## అడవి పందులు దాడిచేసిన పంటలను పరిశీలించిన అధికారులు

తలమడుగు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పత్తి పంటపై అడవి పందుల దాడి.. అధికారులకు విన్నవించినా పట్టింపు కరువాయే అనే కథనం గురువారం ప్రచురితం కావడంతో స్పందించిన మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి, అటవీ శాఖ అధికారి తిలకొసింగ్, ఏఈవో స్ఫూర్తిలు కలిసి అడవిపంది దాడిలో పంట నష్టపోయిన రైతురావుల నిఖిల్‌రెడ్డి పంటపొలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంటకు సంబంధించిన వివరాలను పరిశీలించి రైతుకు నష్టపరిహారం అందే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతు పట్టా పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్‌నెంబర్, గ్రామ పంచాయతీ తీర్మానం, నష్టపోయిన పంటల వివరాలను దరఖాస్తులు పొందుపరచాలని వారు సూచించారు. అదే విధంగా అడవి పందుల దాడిలో నష్టపోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రైతులు పంటలపై అడవి పందుల దాడి చేయకుండా తగుచర్యలను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతు నిఖిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.




పత్తి పంటలను పరిశీలిస్తున్న అధికారులు

## కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే

ఇంద్రవెల్లి , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక కులగణన సర్వే మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతుంది. గురువారం మండలంలోని ఆంజి గ్రామంలో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, పంచాయతీ కార్యదర్శి పాతి మా, టీచర్లు ఆడే ప్రేమ్‌సింగ్, ఆడే జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### సైన్స్‌పోటీలో కనుగుట్ట విద్యార్థుల ప్రతిభ

బోథ్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీలలో మొదటిస్థానంలో నిలిచారు. దీంతో గురువారం ఉపాధ్యాయులు మొదటి స్థానంలో ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. జిలా స్థాయిలో సైతం ప్రతిభ కనబర్చాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఆటోబోల్తా పడి ఓ మహిళ మృతిచెందిన ఘటన ఆదిలాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు.. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన మున్నిబీ(53), భర్త ఫారుఖ్ వీరు పాత బట్టలు విక్రయించే వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాగా గురువారం ఆటోలో పాత బట్టలను నింపుకొని ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రకు బయలుదేరారు. ఈ క్రమంలో చాందా గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఆటోబోల్తా పడింది. ఈ ఘటనలో మున్నిబీ అక్కడికక్కడే మృతిచెందింది. భర్త ఫారూఖ్ అహ్మద్‌కు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో ఓవర్‌లోడ్‌తో అతివేగంగా వెళ్లడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ఐటీడీఏ ఉట్నూర్ డీడీ జాదవ్‌వసంత్‌రావ్

నేరడిగొండ, నవంబరు21(ఆంధ్రజ్యోతి): పదవ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటీడీఏ ఉట్నూర్ డీడీ జాదవ్ వసంత్‌రావ్ అన్నారు. గురువవారం మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల లఖంపూర్‌ను అకస్మీకంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యనందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులున్నారు.

## కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా



ధర్నా చేస్తున్న వికలాంగులు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దివ్యాంగుల ఆత్మీయ సమితి జిల్లా అధ్యక్షులు చందావర్ రాకేష్ అన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.6 వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేస్తూ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రూ.10 లక్షల రుణం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## శాంతాపూర్‌లో వైద్య శిబిరం

● పులి భయంతో ట్రాక్టర్‌లో వెళ్లిన వైద్య సిబ్బంది

ఉట్నూర్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొంగచింత, కుమ్మరికుంట అటవీ ప్రాంతంలో పులివచ్చిందంటూ పుకార్లు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం సాయంత్రం నుంచి కొత్తగూడెం ప్రాంతం నుంచి దొంగచింత అటవీ ప్రాంతంలోకి పులి వచ్చిందంటూ పుకార్లు వ్యాపించాయి. ఒక వైపు అధికారులు నార్నూర్, గాదిగూడ మండలాల నుంచి పెన్‌గంగా మీదుగా మహారాష్ట్ర సరిహద్దుల్లోకి వెళ్లిందని తెలుపుతున్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని శాంతాపూర్‌లో దంతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనురాధా తన సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించడానికి వాహనంలో వెళుతూ అటవీ ప్రాంతంలో పులిఉందని పుకార్లు ఉండడంతో ట్రాక్టర్‌పై ప్రయాణం చేసి శాంతాపూర్‌లో వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరాలు, దగ్గు జలుబు నొప్పులతో బాధపడు తున్న 50 మంది గిరిజ నులకు పరీక్షలు నిర్వహించి వైద్యం అందించామని డాక్టర్ అనురాధ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొమ్ము విజయ్, కలీం తో పాటు సూపర్‌వైజర్లు నూర్‌సింగ్, రాంబాయి, ఏఎన్ఎంలు ఎల్లవ్వ, వరలక్ష్మీలు పాల్గొన్నారు.



శాంతాపూర్‌కు ట్రాక్టర్‌లో వెళ్తున్న వైద్య సిబ్బంది

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



భీష్మ పితామహుని చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ఖానాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలోని గంగపుత్ర మత్స్య పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గంగపుత్ర సంఘ భవనంలో గంగపుత్రుల ఆరాధ్య దైవమైన భీష్మ పితామహుని ఫోటోకు పూలమాలలు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పరిమి సురేష్, ఉపాధ్యక్షులు పరిమి రమేష్, డైరెక్టర్లు గడ్డమీది రవి, గడ్డి సురేష్, పెద్ద మనుషులు లాలు, చంద్ర విలాస్, గణేష్, పెద్దన్న, సురేష్, మధు, రాము, ప్రశాంత్, మదన్, రాహుల్, ప్రణయ్, రమేష్, భీమ్ రావు, శ్రీనివాస్, శ్యామ్, కళ్యాణ్, ఎర్రన్న, స్వామి, నరేష్, భీమయ్య, లక్ష్మణ్, గంగన్న, నరేష్, తదితరులున్నారు.

## వెంకటరామన్‌కు ఘన నివాళి



కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కుంటాల, నవంబర్, 21 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక శాంతిని కేతన్ పాఠశాలలో చంద్రశేఖర వెంకటరామన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ నోబెల్ పురస్కారం అందుకున్న భారతీయులలో ఈయన రెండోవారన్నారు. ఆయన ఫలితంగానే భౌతిక శాస్త్రంలో కాంతి విశ్లేషణము అనే అంశంపై విస్తృతంగా పరిశోధించడం జరిగిందన్నారు. ఈ పరిశోధనకు 1930 సంవత్సరంలో నోబెల్ బహుమతి అందిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కడ్తాల్ విద్యార్థికి సత్యసాయి సంస్థ పురస్కారం



బంగారు పతకం అందుకుంటున్న విద్యార్థి

నిర్మల్ కల్చరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మండలం కడ్తాల్ హైస్కూల్ విద్యార్థి పుట్టపర్తిలో గురువారం సత్యసాయి పురస్కారాలు అందుకున్నారు. సత్యసాయి సేవా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అమృత వర్షిణికి జిల్లాలో ప్రథమ, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని అందజేశారు. 9వ తరగతి చదువుతున్న అమృత వర్షిణిని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీదేవి విద్యార్థిని అభినందించారు.

## అధునాతన టెక్నాలజీతో జైళ్ల నిర్మాణం

● జైళ్లశాఖ వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్




కరీంనగర్‌లో మాట్లాడుతున్న జైళ్ల శాఖ వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్

కరీంనగర్ క్రైం, నవంబరు 21 : జిల్లాల్లో అధునాతన టెక్నాలజీతో జైళ్లను నిర్మిస్తున్నామని జైళ్లశాఖ వరంగల్ రేంజ్ డీఐజీ ఎం సంపత్ అన్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని జైలు అధికారులు, సిబ్బందికి రెండు రోజుల పునశ్చరణ తరగతులు గురువారం కరీంనగర్ జైలులో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైళ్ల శాఖ వరంగల్ రేంజ్ డీఐజీ హాజరై మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో అధునాతన టెక్నాలజీతో జిల్లా జైలును నిర్మిస్తున్నామన్నారు. ఇతర జిల్లాల్లో కూడా అధునాతన టెక్నాలజీతో జైళ్లను నిర్మించి, ఖైదీల రద్దీని తగ్గిస్తామని తెలిపారు. మరో అతిథి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ జైళ్లశాఖ తీసుకుంటున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలు గురించి కొనియాడారు. కరీంనగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ రీజినల్ లెవల్ రిట్రీట్‌లో భాగంగా ఖైదీల సంక్షేమం, సిబ్బంది సంక్షేమం, క్రమశిక్షణ, ఆరోగ్యం, సెక్యూరిటీ గురించి చర్చించి భవిష్యత్తులో జైళ్లశాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జైలు వైద్య అధికారి డాక్టర్ కె వేణుగోపాల్, సైకియాట్రిస్ట్ ఎల్ వర్షి, అప్పన్న గారి వెంకట్రావు, జైలర్స్ పి శ్రీనివాస్, రమేష్, పర్శరామ్, డిప్యూటీ జైలర్స్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.సుధాకర్‌రెడ్డి, రమేష్, సంగీత, మినిస్టీరియల్, మెడికల్ సిబ్బంది, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఇథనాల్ పరిశ్రమ తరలించే వరకు కలిసికట్టుగా పోరాడుతాం

● ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాటానికి పద్మశాలీల మద్దతు

దిలావర్‌పూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాటానికి రోజు రోజుకు మద్దతు పెరుగుతోంది. వివిధ కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఉద్యమకారుల్లో ఉత్సాహం నింపుతున్నాయి. మీరు పోరాడండి మీ వెనుక మేమున్నామంటూ ధైర్యాన్నిస్తున్నాయి. తాజాగా గురువారం పద్మశాలి సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్ష శిబిరానికి వచ్చి తమ సంఘం తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో కూర్చుని ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మా ఊరంతా ఒక్కటే మాటపై ఉన్నామని, ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలన్నదే మా నినాదమన్నారు. ఇప్పటికైనా పునరాలోచించాలని డిమాండ్ చేశారు. రద్దు చేయకపోతే ఏం చేయాలన్న దానిపై మా ప్రణాళికలు మాకున్నాయని స్పష్టం చేశారు. మాకు ఓపిక ఉన్నంత వరకే గాంధీ మార్గంలో ఉద్యమం చేస్తామని, అలా అని మా ఓపికను పరీక్షించొద్దన్నారు. ఊరూరా ప్రజలను కూడగట్టి మహా ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు.



రిలే నిరాహార దీక్ష శిబిరంలో కూర్చుని నిరసన తెలుపుతున్న పద్మశాలి కులస్థులు

### రాష్ట్రస్థాయి జానపద నృత్య పోటీలకు

## నిర్మల్ జిల్లా విద్యార్థులు

నిర్మల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఎస్‌సీఈఆర్‌టీ నిర్వహించిన రాష్ట్రస్థాయి జానపద నృత్య పోటీలకు లోకేశ్వరం మండలంలోని మన్మథ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. వీరు చేసిన నృత్యాన్ని చూసి పలువురు వీరిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... మన్మథ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జానపద నృత్య పోటీల్లో పాల్గొనడం చాలా ఆనంద దాయకమన్నారు. ఇలాగే ముందు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు మా పాఠశాల నుంచి తప్పకుండా విద్యార్థులను తయారు చేసి పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా మన్మథ్ గ్రామస్థులు పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

### చలిలో వణుకుతున్న పేదలకు దుప్పట్లు పంపిణీ

నిర్మల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ జిల్లా నందిపేట్, మాక్లూర్ మండల కేంద్రంలో ఒక ఓపెన్‌షెడ్డులో చలిలో వణుకుతూ కొందరు నిరుపేదలు యాచకులు నిద్రిస్తున్నారని మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు తెలుసుకున్నారు. ఆయన 30 నుంచి 40 కిలోమీటర్లు ప్రయాణించి రాత్రి 8 గంటల సమయంలో అక్కడికి వెళ్లి దాదాపు 28 మందికి దుప్పట్లు, రగ్గులు వారికి అందజేశారు. మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు చేస్తున్నటువంటి సేవలకు పలువురు అభినందించారు. మరి ఇలాంటి సేవలు పేదలకు మరెన్నో చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ... నాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

### ప్రత్యక్ష వీక్షణ పద్ధతిలో విద్యాబోధన

ముథోల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా వారసంతకు వెళ్లి అనేక విషయాలు పరిశీలించి వ్యాపారస్తులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో విద్యార్థులతో పాటు విషయాచార్యులు శ్రీనివాస్ ఉన్నారు. ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ చదువులో భాగంగా క్షేత్ర పర్యటనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

## చెకుముకి ప్రతిభ పోటీలు




విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నిర్మల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జడ్పీఎస్ఎస్ రాజూర విద్యార్థులు సాయితేజ, అమాన్, ఆయేషా మొదటి స్థానంలో నిలిచారు. కాగా ఈ నెల 28న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారు. మొదటి స్థానం పొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

తానూర్ , నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లోని ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి చెకుముఖి ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సైన్సు సంబరాల్లో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో తెలుగుమీడియం ప్రథమ స్థానంలో ఎల్వీ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు అఖిల, వైష్ణవి, లక్ష్మీకాంత్, నిలవగా, ఇంగ్లీష్‌మీడియంలో భోసి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు స్వప్నిక, అశ్వంత్, విజయలక్ష్మీ, రెసిడెన్షియల్‌లో ధనశ్రీ, స్వాతి, ప్రవళిలు ప్రతిభ కనబరిచారు. వీరికి ఈ నెల 28వ తేదిన జిల్లాస్థాయి ప్రతిభ పోటీలు ఉంటాయిని ఎంఈవో నరేందర్ తెలిపారు. సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంశా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు సాయిబాబు, రాజశేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు వందన, సుదర్శన్, భోజారాం, దేవిదాస్, లక్ష్మీ, గంగాసాగర, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం ఖానాపూర్‌లో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మస్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆంగ్ల మాధ్యమము విభాగంలో మొదటి స్థానం సాధించి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం. ఆదర్శిని, ఎం. గౌతం, ఏ. సాయిదత్తులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, తొంటి శంకర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, దీప్తి, శోభారాణి, షఫీ, విజయ కుమార్, ఫరాజ్, కిషన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముథోల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్ష నిర్వహించారు. విజ్ఞాన పరీక్షను మండల అభివృద్ధి అధికారి శివ కుమార్ ప్రారంభించారు. మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 28న జిల్లా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఫోకస్




● రైల్వే స్టేషన్‌లో ముళ్లపొదలు, చెత్తాచెదారంతో నిండిన దృశ్యం

# రైల్వేస్టేషన్‌లో.. సమస్యల తిష్ట!

● కనీస సౌకర్యాలకు నోచుకోని ప్రయాణికులు
● హామీలకే పరిమితమైన నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం
● తలమడుగులో ఆగని ఎక్స్‌ప్రెస్ రైలు



● రైల్వేస్టేషన్‌లో మరమ్మతుకు నోచుకోని చేతి పంపు



● రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు కూర్చుండటానికి కుర్చీలు లేని దృశ్యం

తలమడుగు, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో గల రైల్వే స్టేషన్‌లో అనేక సమస్యలు తిష్ఠ వేశాయి. రైల్వే స్టేషన్‌లోని సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మండలకేంద్రంలో గత 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌లో ప్రయాణిలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలేదు. గత 50ఏళ్ల క్రితం నిర్మించిన రేకుల షెడ్డులోనే ప్రయాణికులు రైలు బండి కోసం వేచి చూస్తున్నారు. అదేవిధంగా విద్యుత్ దీపాలు సక్రమంగా లేకపోవడం రాత్రిపూట ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. రైల్వేస్టేషన్ తాగునీటి సౌకర్యం లేక దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులకు తాగునీటి ఇక్కట్లు తప్పడంలేదు. అంతేకాకుండా రైల్వే స్టేషన్‌లో ముళ్ల పొదలు, చెత్తాచెదారం ఉన్నా సంబంధిత రైల్వే అధికారులు వాటిని తొలగించకపోవడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడంలేదు. తలమడుగు రైల్వేస్టేషన్‌లను ఆధునీకరించి దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు నిలపాలని పలుమార్లు గ్రామస్థులు రైల్వేశాఖ ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఇప్పటి వరకు దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు నిలపడం లేదు. ప్రతిరోజు మండల కేంద్రం నుంచి మహారాష్ట్ర నాందేడ్, ముంబై, నాగపూర్, ఆదిలాబాద్, షిరిడి, తిరుపతి, హైద రాబాద్, సికింద్రాబాద్ ఇతర దూర ప్రాంతాలకు ఎంతోమంది ప్రయాణికులు వెళుతున్నప్పటికీ వారికి మండల కేంద్రంలో ఎక్స్‌ప్రెస్ రైలు ఆగకపోవడంతో ఆదిలాబాద్ వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. గతంలో మండల కేంద్రానికి నాందేడ్ డివిజన్ ఆర్ఎం వచ్చి గ్రామస్తుల సమస్యలను తెలుసుకు ని రైల్వేస్టేషన్‌ను ఆధునీకరించి దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలిపేందుకు కృషి చేస్తానని చెప్పినప్పటికీ కేవలం హామీలకే పరిమితం అయ్యాయి. కానీ తలమడుగు రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రైల్వేశాఖ ఉన్నతాధికారులు స్పందించి తలమడుగు రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి దూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



తలమడుగు రైల్వేస్టేషన్‌లో లోకల్ ట్రైన్ కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు



రైల్వేస్టేషన్‌లో వెలగని విద్యుత్ దీపాలు



ఆంధ్రజ్యోతి పరిశీలన

కుమ్మరికుంట గిరిజన గ్రామం

## గిరిజన గూడాల్లో ప్రబలుతున్న జ్వరాలు

● ముందస్తు వైద్య శిబిరాల ఏర్పాటు ఎప్పుడు!? ● వైద్యం కోసం ఎదురుచూస్తున్న గిరిజనులు

ఉట్నూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) ఉట్నూర్ ఏజెన్సీలోని గిరిజన గూడాలలో స్వల్పంగా జ్వరాలు ప్రబలుతున్నాయి. ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గిరిజన గూడాలలో ముందస్తు వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి గిరిజనులకు వైద్య సేవలు అందించడంతోపాటు చలికాలంలో ప్రబలనున్న వ్యాధుల పట్ల అవగాహన కల్పించా లని పరిశీలకులు అంటున్నారు. గత జూలై మాసం నుంచి కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతం లోని మండలాల్లో అన్ని గ్రామాలలో రోజు వారిగా వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి సెప్టెంబరు మాసం వరకు 3375 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. 11వేల మంది వరకు జ్వరాల బాధతులకు వైద్యసేవలు అందించగా 5700 మందికి ఆర్‌డీ పరీక్షలు, 9900 మందికి పూతలు సేకరించారు. మలేరియా జ్వరాలు తీవ్రత కల్పించక పోగా 20 థైరాయిడ్ బారిన పడడంతో వైద్య సేవలు అందించారు. గతవారం రోజులుగా చలి తీవ్రత పెరుగుతుండడంతో కొందరు జ్వరాలతో బాధపడుతుండగా మరికొందరు దగ్గు, జలుబు, ఒంటినొప్పు లతో బాధపడుతున్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని కుమ్మరికుంట గ్రామాన్ని సందర్శించగా లక్ష్మీబాయి వృద్ధురాలు తీవ్రజ్వరంతో బాధపడుతూ కనిపించింది. అదే మాదిరి దంతనపల్లి పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుకుంటున్న కుమ్మరి కుటుంబం కుమ్మరి కుంటకు చెందిన బాలిక అన్నిబాయి జ్వరంతో బాధపడుతూ ఇంట్లో పడుకొని ఉంది. మరో గిరిజన మహిళ జలుబు,దగ్గు, ఒంటినొప్పులతో బా ధపడుతున్నట్లు తెలిపింది. ఇంటింటికి సర్వే ద్వారా వ్యాధులు నియంత్రణకు కృషి చేసిన విధంగానే ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చలికాలంలో కూడా వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గిరిజన ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.



జ్వరంతో బాధపడుతున్న లక్ష్మీబాయి



జ్వరంతో బాధపడుతున్న అన్నిబాయి

### అవసరమైనచోట శిబిరాలు ఏర్పాటు చేస్తాం

● డాక్టర్ కుడిమెత మనోహర్, ఏడీఎంహెచ్ఓ

గిరిజన గ్రామాలలో ప్రతీరోజు ఏఎన్ ఎంలు, ఆశావర్కర్లు ప్రజలకు అందుబాటు లో ఉండి వైద్యసేవలు అందిస్తున్నారు. వ్యాధులు ఎక్కువగా ఉంటే శిబిరాలు ఏర్పాటు చేస్తాం.



### ప్రారంభమైన రోడ్డు మరమ్మతు పనులు



రోడ్డుపై చేపట్టిన మరమ్మతులు

బోథ్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): అంతరాష్ట్ర రహదారిపై పడిన గుంతలను గురువారం ప్రారంభించారు. పొచ్చెర క్రాస్ రోడ్డు నుంచి ఘన్‌పూర్ వరకు రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడటంతో ప్యాచ్ వర్క్ పనులను చేపట్టారు. ఇన్నాళ్లా ఇబ్బందులు పడిన వాహనదారుల కష్టలు తొలగిపోనున్నాయి.

## సరిహద్దులు దాటుతున్న రేషన్ బియ్యం

● గ్రామాల్లో ద్విచక్ర వాహనాలపై బియ్యం సేకరణ ● అక్రమ రేషన్ బియ్యానికి అడ్డాగా స్వర్ణ
● సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద నిఘా కరువు ● పట్టించుకోని అధికారులు




జర దేఖో!!



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు (ఫైల్)

సారంగాపూర్, నవంబరు21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను దృష్టికిలో ఉంచుకొని ప్రతి నెలకు ఒక్కసారి ఒక్కో వ్యక్తికి 4 కిలోల చొప్పున రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోంది. పేద ప్రజలకే కాకుండా అప్పటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డును అందించడంతో రేషన్‌కార్డు పొందిన కొందరు స్వార్థపరులు రేషన్ బియ్యాన్ని విక్రయించడంతో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమంగా వ్యాపారం చేసే అక్రమార్కులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కిలోకు రూ.10 నుంచి 12ల చొప్పున కొనుగోలు చేస్తూ అక్రమంగా ప్రతీరోజు రేషన్ బియ్యాన్ని సుమారు వేల క్వింటాళ్ల సేకరిస్తూ మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు సమాచారం.

### ద్విచక్ర వాహనాలపై బియ్యం సేకరణ

అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేసే అక్రమార్కులు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని సేకరించడానికి ప్రత్యేకంగా ద్విచక్ర వాహనాలపై కూలీలతో వీధుల్లో వాహనాలపై తిప్పుతూ అక్రమంగా బియ్యాన్ని సేకరించడంతో ఇలాంటి అనుమానాలు రేకెత్తడంతో వేలాది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సేకరించి ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి.

### రేషన్ బియ్యానికి అడ్డాగా మారిన స్వర్ణ

మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అక్రమంగా ప్రతి రోజు కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని స్వర్ణలో గల దుకాణాల సముదాయాలు అడ్డాగా మారాయని, ఇక్కడ అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యం నిల్వ ఉన్నప్పటికీ వాటిపై ఇప్పటి వరకు సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద నిఘా కరువు

సారంగాపూర్ మండలంలోని సిరిపెల్లిలో గల తెలంగాణ సరిహద్దులో నిఘా కరువు కావడంతో ప్రతి నిత్యం అక్రమంగా రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనాల్లో మహారాష్ట్ర లోని షివినికి తరలిస్తూ క్వింటాల్ రేషన్ బియ్యాన్ని రూ. 3,500 నుంచి 4,500 వరకు విక్రయిస్తుండడంతో వేలాది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### అక్రమంగా తరలిపోకుండా చర్యలు తీసుకోవాలి: గ్రామస్థులు

తెలంగాణ రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. అక్రమంగా మహారాష్ట్రకు రేషన్ బియ్యాన్ని తరలించిన సమయంలో పట్టుకొని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సింది ఎంతైనా ఉందంటున్నారు.



**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nirmal Branch, Dist. Nirmal agreed to accord Loan to Loka Navika W/o Loka Prashanth Reddy, Aged 38 Yrs, Occ: Business, R/o H.No.7-2-83/44G, Indranagar, Nirmal Town & Mandal, Nirmal Dist. mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within 7 days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

That the RCC Roofed Residential House bearing H.No. 1-95 admeasuring 4200.00 Sq.fts equal to 466.66 Sq.Yds or say 390.18 Sq.Mtrs out of which Non RCC Plinth area 1006.80 Sq.fts and RCC Roofed Ground Floor Plinth area 1469.12 Sq.fts and First Floor Plinth area 1469.12 Sq.fts, Second Floor Plinth area 1469.12 Sq.fts situated at Kamapur Village of Kaddam Mandal, Nirmal District, within the limits of Gram Panchayat Kamapur under the jurisdiction of Registration District Adilabad and Registration Sub-District Khanapur.

**As Bounded by:**
**East:** House of Dharmapuri Thirumalaiah, **West:** House of Loka Sarupa Rani and others, **North:** G.P.Road, **South:** House of Perka Laxmi Rajam

**Sd/- R. Jagadishwer Rao**
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nirmal Branch, Dist. Nirmal agreed to accord Loan to Puppala Rohith S/o Puppala Ravinder, Aged 32 Yrs, Occ: Business, R/o H.No.3-95, Rajura (V) Lokeshwaram (M), Nirmal (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within 7 **days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

That the Open plot comprised under Sy. No. 1668/2 admeasuring total extent 2178.00 Sq.fts equal to 242.00 Sq.Yds or say 202.33 Sq.Mtrs situated near to H.No. 4-176, Manjulapur, Nirmal Town and Mandal, Nirmal District, within the limits of Municipality, Nirmal, under the Jurisdiction of Regn. Sub Dist. Nirmal and Dist. Regn. Adilabad.

**As Bounded by**
**East:** Road, **West:** Land of Aindla Poshetty, **North:** Land of Ettam Rajamallu, **Southt:** Remaining Land in Sy. No. 1668/2

**Sd/- R. Jagadishwer Rao**
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

**CUB సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**
D.No:5-7-100/13, NH-7, Doctors Lane, Nirmal - 504106
Cell : 9394881390, 08734 - 242555

**బంగారు నగల వేలము నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గడిచినందున సదరు బంగారు నగలు తేది: 27-11-2024 బుధవారం , 1 గం॥లకు (మధ్యాహ్నం) మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బాకాయిలకు జమకట్టుకొనబడును. ఎట్టి కారణము చూపకనే వేలము రద్దు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలం సొమ్ము ఋణఖాతకు జమ అయిన తరువాత కూడా బాకాయిలు రద్దు కానియెడల ఆ ఋణ గ్రహీతపై చట్టరీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బాకాయిలను వసూలు చేయబడును. మరియు వేలం తదుపరి ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది.

| క్ర.సం. | లోన్ నెంబరు | లోన్ పొందిన తేది | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | తూకం మొత్తం గ్రాములలో | లోన్ పొందిన రూపాయలు |
|---|---|---|---|---|---|
| 1 | 502112113011849 | 20-09-2023 | సయ్యద్ ముస్రూర్ హుస్సేన్ ఇ.నెం.6-4-53, కస్బాగావార, నిర్మల్-504106 | 23.20 | 90,000/ |

స్థలం : నిర్మల్ తేదీ : 27-11-2024 సం/- బ్రాంచి మేనేజర్

గమనిక: 1) వేలంలో పాల్గొనదలచినవారు ఆర్.బి.ఐ. నిబంధనల ప్రకారం పాన్‌కార్డు మరియు ఫోటో గుర్తింపు కార్డు ఇవ్వవలెను. మరియు రూ॥ 5,000/-లు ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) విజయవంతమైన బిడ్డర్ అమౌంట్‌ను వెంటనే చెల్లించవలెను. లేనిచో సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారికి పూచీ లేదు.

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 కనిష్ఠం 15.7
నిర్మల్ జిల్లా వార్తలు
8
శుక్రవారం 22 నవంబరు 2024



## చండీ యాగాన్ని దర్శించుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే

నిర్మల్ కల్చరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో నిర్వహిస్తున్న ఆయుత చండీయాగాన్ని గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ దర్శించుకున్నారు. ఆయనతో పాటు జిల్లా అధ్యక్షుడు కే. అంజుకుమార్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మేడిసెమ్మె రాజు, తదితర నాయకులున్నారు.



కృష్ణస్వామీజీతో ఎమ్మెల్యే



జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ కోసం

## వేదికను పరిశీలించిన అధికారులు



వేదికను పరిశీలిస్తున్న జిల్లా నూతన విద్యాధికారి

నిర్మల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : డిసెంబరు మొదటి వారంలో జరుగనున్న జిల్లా సైన్స్, ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కొరకు వేదికను నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారి పి.రామారావు, ఏసీజీఈ పద్మ, కేజీబీవీ సమన్వయ కర్త సలోమి కరుణ, సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, లింబాద్రి, జిల్లా సైన్స్ అధికారి వినోద్‌కుమార్ పరిశీలించారు.



# పెరిగిన పంటల దిగుబడి



- గతంలో కంటే ఈసారి మూడింతల పెరుగుదల
- కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు
- ఎకరానికి 35 క్వింటాళ్లకు పైగా మొక్కజొన్న దిగుబడులు
- సోయాబీన్ సైతం ఎకరానికి ఎనిమిది క్వింటాళ్లు రావచ్చంటున్న అధికారులు
- ఈ సారి రబీలో తగ్గనున్న శనగ పంట సాగు
- దానికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న వైపు చూస్తున్న రైతులు

నిర్మల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పంట దిగుబడులు హద్దులు దాటుతున్నాయని అంటున్నారు. గతానికి భిన్నంగా వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న, పత్తి తదితర పంటల దిగుబడులు గణనీయంగా పెరుగుతుండడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. గత దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సాధించిన దాని కన్నా మూడింతల పంటల దిగుబడులు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కుప్పలు తెప్పలుగా ధాన్యం రాసులు గ్రామ గ్రామాన కలకలలాడుతుండడం పంట దిగుబడులకు సాక్ష్యంగా చెబుతున్నారు. ముఖ్యంగా ఈ ఏడు ఖరీఫ్‌సీజన్‌లో 1.35లక్షల ఎకరాల్లో వరిపంటను సాగుచేశారు. అయితే అధికారులు 2.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నట్లు అంచనా వేశారు. ఎకరానికి 22 నుంచి 23 క్వింటాళ్ల దొడ్డురకం ధాన్యం దిగుబడి వస్తున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. సన్నరకం ధాన్యం సైతం దొడ్డురకం ధాన్యంతో సమానంగా 22 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని అంటున్నారు. గతంలో ఇలాంటి దిగుబడులు ఎప్పుడు రాలేదని దానికి భిన్నంగా ఈ సారి మాత్రం గణనీయ స్థాయిలో దిగుబడులు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఖరీఫ్‌లో 18,641 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేశారు. ఎకరానికి 35 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కాగా జిల్లాలో పత్తిపంట 1,57,539 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. అయితే ఈ సారి సాగు లక్ష్యం పెరగడమే కాకుండా దిగుబడి కూడా విపరీతంగా పెరగడం అన్నదాతల్లో ఆనందాన్ని నింపుతోంది. మొత్తం 11,273 లక్షల క్వింటాళ్లకు పైగా పత్తి పంట దిగుబడి రానున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం ఎకరానికి ఏడు క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని అంటున్నారు.

### పెరుగుతున్న సోయాబీన్ దిగుబడులు

ఇదిలా ఉండగా ఈ సారి సోయాబీన్ పంట దిగుబడులు కూడా విపరీతంగా పెరగనున్నాయని అంటున్నారు. జిల్లాలో 1,05,539 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంటను సాగు చేశారు. దిగుబడి లక్ష్యం 8.45 లక్షల క్వింటాళ్లకు పైగా రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎకరానికి ఎనిమిది క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో సోయాబీన్ పంటకు మద్దతు ధర అత్యధికంగా ఉన్న కారణంగా ఈ పంట ఈ సారి రైతులకు వరంగా మారనుందని అంటున్నారు. జిల్లాలో భైంసా డివిజన్‌లో సోయాబీన్ పంట అత్యధికంగా సాగవుతున్న సంగతి తెలిసిందే. అధికారులు ఈ పంట సాగుతో పాటు మార్కెటింగ్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం అలాగే ఈ ప్రాంత నేలలు ఆ పంటకు అనుకూలంగా ఉండడంతో దిగుబడులు పెరుగుతున్నాయని అంటున్నారు.



సోయాబిన్ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన దృశ్యం

### శనగకు ప్రత్యామ్నాయంగా మళ్లీమొక్కజొన్న పంట

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విధించిన ఆంక్షల కారణంగా రబీ సీజన్‌లో మొక్కజొన్న పంట సాగు క్రమంగా తగ్గుతూ వస్తోంది. దానికి బదులుగా రైతులు శనగ పంటను సాగు చేస్తున్నారు. ఈ సారి రబీ సీజన్‌లో శనగ పంట సాగును తగ్గించి మొక్కజొన్న పంటను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ సారి అదనంగా 20వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. ఈ పరిణామాల కారణంగా శనగ పంట గణనీయంగా తగ్గి మొక్కజొన్న పంట సాగు విస్తరించనుందని అంటున్నారు.

### పరిస్థితుల అనుకూలతే కారణం

ఇదిలా ఉండగా జిల్లాలో గణనీయంగా ధాన్యం, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ పంటల దిగుబడులు పెరుగుతుండడానికి వాతావరణ పరిస్థితుల అనుకూలతే కారణమని చెబుతున్నారు. విస్తారంగా వర్షాలు కురియడం, ప్రాజెక్టులు, చెరువుల్లో నీరు పుష్కలంగా అందుబాటులో ఉండడమే కాకుండా గాలి, ఇతరత్రా పరిస్థితులు అనుకూలించడంతో పంటలు గణనీయంగా దిగుబడి సాధిస్తున్నాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. అలాగే ప్రభుత్వం సైతం మద్దతు ధరను పెంచడం, అవసరమైన చోటల్లా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండడం, అలాగే తూకం, తేమ విషయాల్లో అధికారులు పర్యవేక్షిస్తుండడం లాంటి అంశాలన్ని రైతులకు అనుకూలంగా మారుతున్నాయని చెబుతున్నారు. మొత్తానికి జిల్లాలో ఈ సారి పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోందంటున్నారు.



కొనుగోలు కేంద్రంలో పంటను తూకం చేస్తున్న దృశ్యం

తైబజార్ వసూళ్లలో

## అన్ని వర్గాలకు ఒకే రకం రుసుం అమలు పరచాలి

- మున్సిపల్ కమిషనర్‌కు భైంసా బీజేపీ ప్రతినిధుల విజ్ఞప్తి



మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ ప్రతినిధులు బృందం

భైంసా, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలో ప్రతి సోమవారం జరిగే వారంతపు సంతలో తైబజార్ వసూళ్లలో అన్ని వర్గాలకు ఒకే రకపు రుసుం అమలు పరచాలని భైంసా పట్టణ బీజేపీ ప్రతినిధుల బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంబంధిత విషయంలో గురువారం భైంసా పట్టణ బీజేపీ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్, పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సిందే కపిల్ ల నేతృత్వంలో పార్టీ బృందం మున్సిపల్ కమీషనర్ రాజేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందచేసింది. ఈ సందర్భంగా బీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ తై బజార్ నిర్వాహకులు ఒక వర్గానికి తక్కువ రుసుం, మరో వర్గానికి అధిక రుసుం వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక రుసుం వసూళ్లపై ప్రశ్నించిన ఒక వర్గం విక్రయదారులపై వేదింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. అంతేకాకుండా తైబజార్ రుసుం వసూళ్ల రసీదులు సైతం సక్రమంగా అందించడం లేదని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు సంబంధిత విషయంలో విచారణ జరిపి తైబజార్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుసుం వసూళ్ల ప్రక్రియలో సమానతను పాటించకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తప్పవని వెల్లడించారు. ఇందులో పార్టీ ప్రతినిధులు రావుల పోశెట్టి, ముళ్లవార్ అనిల్, చొప్పరి వెంకటేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 26న కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన



నిర్మల్ కల్చరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరించే రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై ఈ నెల 26న నిరసన కార్యక్రమం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఎస్‌కేఎం, కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అన్ని పంటలకు మద్దతు ధర, వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా మంజూరు చేయాలని, రైతు రుణమాఫీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను అమలు తదితర విధానాలపై పోరాటాలు చేయనున్నట్టు తెలిపారు. నాయకులు దుర్గం నూతన్ కుమార్, పోశెట్టి, తొడసం శంఖు, మురళిమోహన్, గంగారాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'మీ విద్యా సామాగ్రి మాకు వద్దు'

- పీఎంకే పంపిణీ చేసిన సామాగ్రిని తిరిగి ఇచ్చేసిన గ్రామస్థులు

దిలావర్‌పూర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : సామాజికసేవ పేరుతో ఇథనాల్ పరిశ్రమ (పీఎంకే) వారు బన్సపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పంపిణీ చేసిన విద్యా సామాగ్రిని గురువారం వారి తల్లిదండ్రులు తిరిగి ఇచ్చేశారు. పీఎంకే సంస్థ డీజీఎం భరత్‌యాదవ్ మండలంలోని బన్సపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, ఇతర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యుల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల ప్రజలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రజలను ఇలాంటి చర్యలతో మభ్య పెట్టాలని చూస్తే అత్యాశే అవుతుందని, మీరెన్ని రకాలుగా ప్రయత్నించినా మా అజెండా మాత్రం ఇథనాల్ పరిశ్రమ రద్దు కావడమేనని స్పష్టం చేశారు. తీవ్ర విమర్శలు రావడంతో బన్సపల్లి గ్రామస్థులు గురువారం అత్యవసరంగా సమావేశమయ్యారు. గ్రామస్తులకు తెలియకుండా విద్యా సామాగ్రి పంపిణీ చేశారని, ఇథనాల్ పరిశ్రమకు సంబంధించిన వారని తెలియక పాఠశాల ఉపాధ్యాయులు విద్యా సామాగ్రి పంపిణీకి అనుమతినిచ్చినట్లు పేర్కొన్నారు. వెంటనే పంపిణీ చేసిన విద్యా సామాగ్రిని విద్యార్థుల తల్లిదండ్రులు తిరిగి ఇచ్చేశారు. ఇథనాల్ పరిశ్రమ రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని బన్సపల్లి గ్రామస్తులు తీర్మానం చేశారు. ఇథనాల్ పరిశ్రమ రద్దు చేసే వరకు దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామస్తులతో కలిసి నడుస్తామని తెలిపారు.

### మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన బీజేఎల్పీ నేత ఏలేటి

లక్ష్మణచాంద, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ నాయకులు, లక్ష్మణచాంద తాజా మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డిని నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ముత్యంరెడ్డి హృదయ సంబంధ సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత బుధవారం ఆయనకు స్టంట్ సర్జరీ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గురువారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ముత్యంరెడ్డిని కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లక్ష్మణచాంద మాజీ ఎంపీటీసీ ఓస రాజు కూడా ఉన్నారు.

### డీఈవోను సన్మానించిన ట్రస్మా



నిర్మల్ కల్చరల్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన రామారావును గురువారం జిల్లా ట్రస్మా నాయకులు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు అబ్బాస్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, ముజీద్ ఖాద్రి, సునీల్ కుమార్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

### సన్మానించిన టీజీవీపీ

టీజీవీపీ నాయకులు గురువారం డీఈవో రామారావును సన్మానించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కే. ప్రవీణ్‌కుమార్, దీక్షిత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెంబి, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మ్యాక్స్ సొసైటీలో ఏడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు రకాల రుణ, బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎం ఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్‌ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపలు, తేనెటీగలు పెంపకం వంటి రంగాల్లో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, ఏడీసీసీ బ్యాంక్ ఖానాపూర్ శాఖ మేనేజర్ కల్పన, ఎఫ్‌ఎల్‌సీ మచిందర్ రెడ్డి, సీఎఫ్ఎల్ జాదవ్, సీఈవో ఆశన్న, మాజీ ఎంపీపీ సల్ల రామేశ్వర్ రెడ్డి, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం మండలంలో

## సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2.4 కోట్ల నిధులు మంజూరు

- ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



ప్రొసీడింగ్ కాపీలను అందచేస్తున్న ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ శాఖ ద్వారా లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.4 కోట్ల నిధులు మంజూరి చేసిందని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వెల్లడించారు. గురువారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నిధుల మంజూరి పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు సీతక్కకు లోకేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొని ఉన్న అంతర్గత రోడ్ల సమస్యలను, ఆయా గ్రామాలవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి సీతక్క సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం గాను రూ.2.4 కోట్లతో పనులను మంజూరి చేసిందని తెలిపారు. ఇందులో లోకేశ్వరం మండల సహకార సంఘం చైర్మెన్ రత్నాకర్ రావ్, మాజీ ఎంపీపీ భోజన్న, మాజీ సర్పంచులు ముత్తాగౌడ్, రమణా రెడ్డి, నరేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయిరెడ్డి, పార్టీ యూత్ ప్రతినిధులు రాజు, ప్యాట సుధాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యేకు వినతి పత్రం

కుభీర్, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన గ్రామస్తులు గురువారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. తన నివాసంలో ఆయనను కలిసిన గ్రామస్తులు తమకు కుభీర్ రోడ్డు నుండి గ్రామం వరకు రోడ్డు సరిగా లేదని రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ తూం రాజేవ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్‌చౌహాన్, దిగంబర్‌పాటిల్, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచ్ దత్తుగౌడ్, రాజు, అనీల్, శేకర్, వంశీ, బాబన్న, గంగాధర్, శ్రీధర్, గ్రామస్తులున్నారు. మండలంలోని గొడిసెర గ్రామానికి చెందిన చిట్టపు హన్మండ్లుకు రూ. 38500ల సీఎం సహాయనిధి చెక్కును మాజీ మ్మెల్యే విఠల్‌రెడ్డి అందజేశారు.

### సంక్షిప్త సమాచారం

రోడ్డు ప్రమాదంలో

## ఇద్దరికి తీవ్రగాయాలు



ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

నర్సాపూర్(జి), నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. నందన్ గ్రామానికి చెందిన కూనస్వామి(48) పనులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రాంపూర్ గ్రామం 61వ జాతీయ రహదారిపై నిర్మల్ నుంచి భైంసా వెళ్తున్న కదం దీపక్ బైక్‌తో వెనుక నుంచి ఢీకొనడంతో దీపక్ తీవ్రంగా గాయపడగా, స్వామికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు.

సెప్టిక్ ట్యాంక్ వాహనానికి

## మున్సిపాలిటి లైసెన్స్ తప్పనిసరి

భైంసా, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహన యజమానులు తమ వాహనానికి సంబంధించి మున్సిపాలిటి నుంచి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని భైంసా మున్సిపల్ కమీషనర్ రాజేష్ కుమార్ ఆదేశించారు. గురువారం పట్టణంలోని సెప్టింగ్ ట్యాంక్ క్లీన్ చేసే వాహన యజమానులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వాహన యజమానులు ప్రభుత్వం విధించిన నియమ, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. సెప్టిక్ ట్యాంక్ నుంచి క్లీన్ చేసిన వ్యర్థాలను నిర్దేశించిన ప్రదేశాల్లోనే పారవేయాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రూ. 5 వేల నుంచి రూ.10 వేల వరకు జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఇందులో మున్సిపాలిటి శానిటరి ఇన్‌స్పెక్టర్ అనీస్, సెప్టింక్ ట్యాంక్ క్లీన్ చేసే వాహనాల యజమానులు పాల్గొన్నారు.